ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 32, పేజీలు : 8+4 వెల : 6.50

సోనియాగాంధీకి అస్వస్థత, ఆసుపత్రిలో చేరిక 2లో
మేఘాలయ సిఎంగా మరోసారి సంగ్మా 5లో

# హైదరాబాద్‌లో పౌర విమానయాన పరిశోధన కేంద్రం

## రూ. 400 కోట్లతో బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు

### జులై నుంచే పరిశోధనలు ఆరంభం

### తెలంగాణకు మోడీ సర్కార్ మరో కానుక: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యున్నత ప్రమాణాలతో కూడిన మరో పరిశోధన సంస్థను తెలంగాణలో ఏర్పాటు చేయనుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. పౌర విమానయాన రంగంలో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో బాటలు వేసే సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (సిఎఆర్‌ఓ)ను రూ.400కోట్లకు పైగా అంచనా వ్యయంతో కేంద్ర ప్రభుత్వం బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేయనుంది. ఏయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రంలో విమానయాన రగంలో రానున్న రోజుల్లో చోటు చేసుకోనున్న సాంకేతిక మార్పులను అవసరమైన పరిశోదనలు జరగనున్నాయి. ఈ యేడాది జూలై నుంచి పరిశోధనలు ప్రారంభించడమే టార్గెట్‌గా భారతదేశంలో మొదటిసారిగా గృహ-5 ప్రమాణాలతో నిర్మిస్తున్న ఈ పరిశోధనా కేంద్రంలో వివిధ రకాల పరిశోధన సౌకర్యాలను కల్పించనున్నారు. మొత్తం 12 రకాల అంతర్జాతీయ ప్రమాణాలో కూడిన పరిశోధనా సౌకర్యాలు కలిగిన ఈ పౌరవిమానయాన పరిశోధన నిర్మాణ పనులను శరవేగంగా సాగుతున్నాయి. డిసెంబరు 2023 లోగా ఈ కేంద్రం సేవలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని కేంద్ర మంత్రి తెలిపారు.

భారత పౌరవిమానయాన రంగానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా, తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే అంతర్జాతీయ ప్రమాణాలో కూడి ఈ పరిశోధన కేంద్రాన్ని హైదరాబాద్‌లోని బేగంపేటలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించిన ప్రధాని నరేంద్ర మోడికి తెలంగాణ ప్రజల తరుపున హృదయ ≫2



## అందుకే ఉగ్రవాదులు నన్ను చంపలేదు..
### -లండన్‌లో రాహుల్

**లండన్,మార్చి 3:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాను ఇటీవల చేపట్టిన భారత్‌జోడో యాత్రలో ఎదురైన ఓ అనుభవం గురించి సంచలన వ్యాఖ్యలుచేశారు. కాశ్మీర్‌లో పర్యటిస్తున్నపుడు తనకు ఉగ్రవాదులు ఎదురయ్యారని రాహుల్ వెల్లడించారు. 'ఆ సమయంలో వారు నన్ను వారు చంపేసేవారే.. కానీ, అలా చేయలేదు' అన్నారు. ≫2

## వీధి కుక్కల నియంత్రణకు కమిటీ

**హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త:** నగరంలో వీధి కుక్కల నియంత్రణ కుక్కకాటు నివారణకు జిహెచ్‌ఎంసిలో హై లెవల్ కమిటీ ఏర్పాటు చేశారు. ఇటీవల మేయర్ విజయ లక్ష్మి అధ్యక్షతన అన్ని పార్టీల కార్పోరేటర్లతో పాటు కమిషనర్, డిప్యూటీ మేయర్, స్వచ్ఛంద సంస్థలు, అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కుక్కల నియంత్రణ, కుక్కకాటు ఇబ్బందులు లేకుండా చేయడానికి, ఏబిసి మానిటరింగ్ కమిటీ వేయాలని తీర్మానించారు.

ఈ మేరకు కుక్కల నియంత్రణకు హై లెవల్ కమిటీని ఏర్పాటు కమిషనర్ ఉత్తర్వులు జారిచేశారు. హై లెవల్ కమిటీలో బిఆర్‌ఎస్ పార్టీ నుంచి కార్పోరేటర్లు సిఎన్‌రెడ్డి, బన్నాల గీతా ప్రవీణ్, బిజెపినుంచి పద్మా వెంకటరెడ్డి, వి.శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ నుంచి దర్పల్లి రాజశేఖరరెడ్డి, రజిత, ఎంఐఎంనుంచి సయ్యద్ సోహెల్ ఖాద్రీ, మిర్జాముస్తఫా బేగ్‌లు ఉన్నారు. ఈ కమిటీలో కో ఆర్డినేటర్‌లుగా డిప్యూటీ డైరక్టర్ విల్సన్‌లు వ్యవహారించనున్నారు. ఈ హైలెవల్ కమిటీ జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న ఎనిమల్ కేర్ సెంటర్‌లను పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలపై నివేదిక అందజేయనున్నారు.

## ఢిల్లీ హైకోర్టులో సిసోడియా బెయిల్ పిటిషన్

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా శుక్రవారం నాడు ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తనపై సిబిఐ నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని, ఒకవేళ ఇది సాధ్యం కాకుంటే బెయిల్ మంజూరు చేయాలని సిసోడియా సుప్రీం కోర్టును కోరడం తెలిసిందే. సిసోడియా వినతిని సుప్రీం కోర్టు తిరస్కరించడం విదితమే.

దీనిపై ఢిల్లీ హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం కోర్టు సూచించడంతో సిసోడియా తరపున శుక్రవారంనాడు బెయిలు పిటిషన్ దాఖలయ్యింది. దీనిపై శనివారం నాడు విచారణ జరగనుంది. ప్రస్తుతం సిసోడియా సిబిఐ కస్టడీలో వుండగా, ఇది శనివారంతో ముగియనుంది. దీని తరువాత ఆయనను సిబిఐ అధికారులు కోర్టులో హాజరు పరిచి తీహార్ జైలుకు తరలించే అవకాశాలున్నాయి. మరో వైపు సిసోడియా అరెస్టును ఆప్ మరోసారి ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ తరపున ఢిల్లీ విభాగం మీడియాకు ప్రకటన విడుదల అయ్యింది.



సిఎస్ శాంతికుమారి



గవర్నర్ తమిళిసై

## డియర్ సిఎస్! ఢిల్లీకంటే రాజ్‌భవన్ దగ్గరే..
### సుప్రీంకోర్టుకు వెళ్లిన సిఎస్‌పై గవర్నర్ తమిళిసై ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి3:** రాజ్‌భవన్,ప్రగతి భవన్ మధ్య వివాదం ముదురుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన పది బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టడాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశమైంది. దీనిపై శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. పంపిన బిల్లులకు తక్షణమే గవర్నర్ ఆమోద ముద్ర వేసేలా ఉత్తర్వులుఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పిటీషన్‌లో కోరారు. రాజ్‌భవన్ ఢిల్లీ కంటే దగ్గరగా ఉంటుంది. సిఎస్‌గా బాధ్యతలు తీసుకున్నాక రాజ్‌భవన్‌కు రావడానికి శాంతికుమారికి సమయం లేదా? అధికారికంగా రాలేదు. ప్రోటోకాల్ లేదు. మర్యాదపూర్వకంగా కూడా సిఎస్ నన్ను కలవ లేదు. స్నేహ పూర్వక వాతావర ≫2

## 12న రాష్ట్రానికి అమిత్‌షా



### రథయాత్రలకు సిద్ధమవుతున్న బిజెపి

### కర్ణాటక ఎన్నికల అనంతరం తెలంగాణలో అమిత్‌షా మకాం!

**హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త:** తెలంగాణలో పట్టుసాధించేందుకు బిజెపి తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తుంది. అందులో భాగంగానే కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణపై దృష్టిసారించినట్లు బిజెపి రాష్ట్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అందులో భాగంగానే కర్ణాటకలో ఎన్నికలు ముగియగానే తెలంగాణాలో అమిత్ షా మకాం వేస్తారని నేతలు చెప్తున్నారు. రాష్ట్ర నేతల మధ్య సమన్వయంపై దృష్టిసారించిన అమిత్ షా ప్రతి రోజు ఒక నేత ఇంట్లో సమావేశం కావాలని ఆదేశించారు. పార్టీలో చేరికలకు సమన్వయం చేసుకునే బాధ్యతను బన్సల్‌కు అప్పగించినట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తోన్న వేళ ప్రజాసంగ్రామ యాత్ర స్థానంలో రథయాత్ర చేపట్టాలని బిజెపి అధిష్ఠానం దిశానిర్దేశం చేసింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఐదు విడుదతలలో ప్రజా సంగ్రామ యాత్రను చేపట్టిన సంగతి తెలిసిందే. ముందస్తు ఎన్నికల ఊహాగానాల నేపథ్యంలో ఆరోవిడతకు విరామం ప్రకటించారు. పాదయాత్రకు బదులు రథయాత్ర చేయాలని రాష్ట్ర బిజెపి నాయకత్వం భావిస్తోంది., అందులో భాగంగానే ఐదు రథాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ రథయాలో బండి సంజయ్ ఒక్కరే చేపట్టకుండా ముఖ్యనేతలు చేసేలా ప్రణాళికలు బిజెపి నాయకత్వం రూపొందిస్తోంది. ఏప్రిల్ తొలి వారంలో పార్లమెంటరీ వారీగా రథయాత్రను చేపట్టనున్నారు.

పార్లీమెంట్ లోని ఒక్కో అసెంబ్లీ నియోజవకర్గంలో ఒక్కో రోజు యాత్ర చేపట్టేలా ప్లాన్ చేసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. ముఖ్యనేతలు చేసే రథయాత్రల్లో భాగంగా పార్లమెంటులోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బండి సంజయ్ రథయాత్రంలో పాల్గొనేలా సిద్ధం చేస్తున్నారు. ఈనెల 12న అమిత్ షా తెలంగాణ పర్యటనకు రానున్నారు. హాకింపేటలో అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత సంగారెడ్డిలో నిర్వహించే మేధావుల సదస్సులో పాల్గొంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## ఆగని గ్యాస్ నిరసనలు
### సిలిండర్‌ను ఉరి తీసి, పాడె కట్టిన బిఆర్‌ఎస్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి3:** పెరిగిన గ్యాస్ ధరలు,కేంద్రం తీరును నిరసిస్తూ అధికార బిఆర్‌ఎస్ ఆందోళనలు రెండోరోజూ కూడా కొనసాగాయి. పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళనను చేపట్టాయి. బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు పలుచోట్ల ధర్నాలు నిర్వహించారు. గ్యాస్ సిలిండర్‌ను ఉరితీసి... మరో సిలిండర్‌ను పాడెపై ఊరేగిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు.

పెరిగిన ధరలతో సామాన్య,మధ్య తరగతి కుటుంబాలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో గ్యాస్ ధర రూ.500 నుంచి రూ.1200కు చేరిందని ఆరోపించారు. కేంద్రం కార్పొరేట్ శక్తులకే కార్పెట్ వేస్తుందని... సామాన్య మధ్య తరగతి కుటుంబాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. పెరిగిన వంట గ్యాస్ ధరలకు నిరసనగా..హైదరాబాద్ కోఠిలో బిఆర్‌ఎస్ పార్టీ మహిళలు వినూత్నంగా నిరసనకు దిగారు. రెండో రోజు గోషామహల్ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు నిరసన కొనసాగించారు. కోఠిలో గ్యాస్ లోడ్‌తో వెళ్తున్న ఆటోను.... బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు శీలం సరస్వతితో పాటు పలువురు మహిళలు అడ్డుకున్నారు. ఆటోడ్రైవర్,కార్మికుడు కూడా మహిళలకు మద్దతుగా గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పేద,సమాన్య తరగతి ప్రజలకు పెను భారంగా మారిన పెంచిన వంట గ్యాస్‌ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలు పెంచినందుకు నిరసనగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో హోమ్ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన మహాధర్నాలో పెద్దసంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు కట్టెల మోపు, ఖాళీ సిలిండర్ పట్టుకొని నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సమ ≫2



శుక్రవారం హైదరాబాద్‌లో గ్యాస్ నిరసనల దృశ్యం

## సాత్విక్ ఆత్మహత్య కేసు ప్రిన్సిపాల్ సహా నలుగురి అరెస్టు

### నార్సింగి శ్రీచైతన్య కళాశాల అడ్మిన్, ప్రిన్సిపాల్, వైస్, వార్డెన్‌ను రిమాండ్‌కు తరలించిన పోలీసులు

### ఐపిసి 305 సెక్షన్ కింద కేసు నమోదు, మానవహక్కుల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన ఎస్‌ఎఫ్‌ఐ



**నార్సింగి, మార్చి 3 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో సాత్విక్ బలవన్మరణానికి కారణమైన నలుగురు ఉద్యోగులను నార్సింగి పోలీసులుశుక్రవారం రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా ఫారుఖ్‌నగర్ మండలం షాద్‌నగర్ టౌన్ ప్రాంతానికి చెందిన నాగుల రాజా ప్రసాద్ తన కుమారుడైన సాత్విక్(16)ను ఈ విద్యా సంవత్సరం నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదివేందుకు అడ్మిట్ చేశాడు. కొద్ది రోజుల క్రితమే సాత్విక్ తనతండ్రికి ఫోన్‌చేసి కళాశాలకు రప్పించుకున్నాడు. కళాశాలలో తనకు జరుగుతున్న అవమానం, ఉపాధ్యాయుల టార్చర్‌పై తండ్రికి తెలిపాడు. నీ భవిష్యత్తు కోసమే వారు అలా ప్రవర్తించి ఉంటారు. ఈ విద్యా సంవత్సరం ముగిసిన తరువాత మరో కళాశాలకు మారుస్తామని తండ్రి తన కొడుకును ఓదార్చి వెళ్లాడు. ఇంతలోనే సాత్విక్ తనఆత్మహత్యకు శ్రీచైతన్య కళాశాల నార్సింగి శాఖకు చెందిన అడ్మిన్ ప్రిన్సిపాల్ అకలంకం నర్సిహ్మాచారి అలియాస్ ఆచారి(57), ప్రిన్సిపాల్ తియ్యగురు శివ రామకృష్ణా రెడ్డి(64), వార్డెన్ కందరబోయిన నరేష్(30), వైస్ ప్రిన్సిపాల్ ఒంటెల శోభన్‌బాబు(43)లే కారణమంటూ సూసైడ్ నోట్ రాసి తరగతి గదిలోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

తన కుమారుడి చావుకు కారకులైన శ్రీచైతన్య కళాశాల ఉద్యోగులు నలుగురిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని విద్యార్థితండ్రి రాజా ప్రసాద్ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుల ≫2

## 17 నుంచి సిపిఎం జనచైతన్య యాత్ర

### మొత్తం మూడు ప్రాంతాల నుంచి యాత్రలు

### 23న ఆదిలాబాద్.. 24న నిజామాబాద్ నుంచి ప్రారంభం, 29న హైదరాబాద్‌లో ముగింపు సభ

### పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు



శుక్రవారం మీడియాతో బివి రాఘవులు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యాత్రల కాలం కొనసాగుతోంది. మొన్నటి వరకు బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర చేపట్టగా.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి యాత్ర కొనసాగిస్తున్నారు.. తెలంగాణ వైఎస్సార్సీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ జనచైతన్యయాత్ర పేరుతో బస్సు యాత్రను చేపట్టనుంది. ఈనెల 17 నుంచి యాత్ర ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుంచి యాత్రను చేపట్టనున్నారు. 17న వరంగల్‌లో ఒక యాత్ర ప్రారంభం అవుతుండగా.. 23న ఆదిలాబాద్ నుంచి మరొక యాత్ర.. 24 నుంచి నిజామాబాద్ నుంచి ఒక యాత్ర ప్రారంభం కానుంది. మూడు యాత్రలు కూడా ఈ నెల 29న హైదరాబాద్‌లో ముగింపు సభతో ముగియనున్నాయి. ప్రధానంగా బిజెపి అప్రజాస్వామిక విధానాలు, మతోన్మాదం దేశానికే విఘాతం కలిగిస్తున్న తీరును ప్రజలకు వివరించనున్నారు.

ఇందుకు సంబంధించిన వివరాలను సిపిఐఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం మీడియాకు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, పోతినేని సుదర్శన్, జాన్‌వెస్లీతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని మోడీప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థను ≫2

## పాఠశాల భవనంపైనుంచి పడి విద్యార్థికి తీవ్ర గాయాలు

### ఖమ్మంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఘటన 2లో



3లో

ప్రముఖ రచయిత్రి కె. రామలక్ష్మి ఆరుద్ర కన్నుమూత



శుక్రవారం భోపాల్ ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

# పాఠశాల భవనంపైనుంచి పడి విద్యార్థినికి తీవ్ర గాయాలు

**ఖమ్మం, మార్చి 3, ప్రభాతవార్త:** పాఠశాల భవనంపై నుంచి పడడంతో విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ప్రాంతంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సాయిశరణ్య ప్రమాదవశాత్తు పాఠశాల మూడో అంతస్తు నుంచి కిందపడింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన పాఠశాల సిబ్బంది విద్యార్థినిని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఆత్మహత్యకు ప్రయత్నించిందా అన్న విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థిని ఆరోగ్యపరిస్థితి మెరుగ్గానే ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. విద్యార్థిని అనారోగ్య పరిస్థితుల కారణంగా భవనంపై నుంచి ప్రమాదవశాత్తు పడిపోయిందని స్కూలు యాజమాన్యం స్పష్టం చేస్తోంది. విద్యార్థిని తల్లిదండ్రులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నప్పటికీ ఈ ఘటనపై స్పందించడానికి వారు నిరాకరించారు. విషయం తెలుసుకున్న పిడిఎస్‌యు, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల వద్దకు చేరుకున్నారు. పదవ తరగతి చదువుతున్న సాయి శరణ్యపై వత్తిడి తీసుకురావడం వల్లనే విధ్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వారు ఆరోపించారు. పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్న సంఘాల ప్రతినిధులు పాఠశాలలో ఫర్నిచర్‌ను, పూల కుండీలను ధ్వంసం చేశారు. పాఠశాల లైసెన్స్‌ను రద్దుచేయాలని, బాధ్యులైన యాజమాన్యంపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల దురాగతాలను అదుపుచేయాలని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో వారిని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్‌గా తారిఖ్ అన్సారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి3:** రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్‌గా తారిఖ్ అన్సారీని సిఎం కెసిఆర్ నియమించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తారిఖ్ అన్సారీ ఈ పదవిలో మూడేండ్ల పాటు కొనసాగనున్నారు. సిఎం కెసిఆర్ చేతుల మీదుగా తారిఖ్ అన్సారీ ఉత్తర్వులు అందుకున్నారు.

## రేపు ఢిల్లీకి ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి3:** ఈనెల 5న ఎమ్మెల్సీ కవిత ఢిల్లీకి వెళ్లనున్నారు. బిబిసి ఇండియన్ స్పోర్ట్స్ వుమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో కవిత పాల్గొననున్నారు. బిబిసి ఇండియన్ స్పోర్ట్స్ వుమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డులకు వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను,రెజ్లర్లు,సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్,షట్లర్ పివి సింధు, బాక్సర్ నిఖత్ జరీన్ నామినేట్ అయ్యారు.

# రాజ్‌భవన్ దగ్గరే..

≫ ణంలో అధికారిక పర్యటనలు ఉపయోగపడతాయి' అని తమిళిసైట్వీట్‌చేశారు.గవర్నర్‌వద్ద 2022 సెప్టెంబర్ నెల నుంచి 7 బిల్లులు, 2023 ఫిబ్రవరి నుంచి 3బిల్లులు పెండిం గ్‌లో ఉన్నాయని న్యాయస్థానానికి సిఎస్ తన పిటీ షన్‌లో వివరించారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ఉభయ సభల్లో ఆమోదించు కున్న బిల్లులను పెండింగ్‌లో పెట్టడం సబబు కాదని వెంటనే ఆమోదించేలా గవర్నర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 2022 సెప్టెంబర్ 14న గవర్నర్ ఆమోదం కోసం పంపిన బిల్లులు ఇవే- తెలంగాణ విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లు, ములుగులోని అటవీ కళాశాల, పరిశోధనా సంస్థను అటవీ విశ్వవిద్యాలయంగా మార్చే బిల్లు, అజామాబాద్ పారిశ్రామిక ప్రాంత చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ నిబంధనల చట్ట సవరణ బిల్లు, పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట సవరణ బిల్లు, ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, మోటార్ వాహనాల పన్ను చట్ట సవరణ బిల్లు, 2023, ఫిబ్రవరి 12న గవర్నర్ ఆమోదం కోసం పంపిన బిల్లులు ఇవే-మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లు. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం 8 బిల్లులను తీసుకొచ్చింది. వీటిలో జిఎస్టీ చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదం తెలపగా... మిగిలిన 7 బిల్లులు గత దాదాపు గత 6 నెలలుగా రాజ్‌భవన్‌లోనే పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి తోడు గత నెలలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మరో ఐదు కొత్త బిల్లులు ఉభయ సభల ఆమోదం పొందగా, అందులో వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్ర బడ్జెట్ ఖర్చుల ఆమోదానికి సంబంధించిన ద్రవ్యవినిమయ,ఫైనాన్స్ (2) బిల్లులను గవర్నర్ ఆమోదించారు. మిగిలిన మూడు బిల్లులు ప్రస్తుతం రాజ్‌భవన్‌లోనే గవర్నర్ ఆమోద ముద్ర కోసం వేచి చూస్తున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టును ఆశ్రయించడంపై గవర్నర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎస్‌ను ఉద్దేశించి ట్వీట్ చేశారు.

# ఆగని గ్యాస్ నిరసనలు

≫స్యలు పరిష్కారానికి బదులు, ప్రజలపై నానా భారాలు మోపుతుందని హోంమంత్రి ఆరోపించారు. గత ఎనిమిదేళ్లలో తెలంగాణ రాష్ట్రం ప్రతి రంగంలోనూ అద్భుతంగా అభివృద్ధి చెందుతుండగా... కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తోన్న విధానాల వల్ల దేశ భవిష్యత్తు అధోగతి పాలైందన్నారు. కేంద్ర విధానాలైన నోట్ల రద్దు, జిఎస్టీ,వంట గ్యాస్,పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో ప్రజలు నిత్య జీవితంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్ నేతృత్వంలో బిఆర్‌ఎస్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సత్తుపల్లి పరిధిలోని తల్లాడలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖాళీ గ్యాస్ బండలు,కట్టెల మోపులు మోస్తూ నిరసన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను తగ్గించని పక్షంలో... రాష్ట్ర వ్యాప్తంగా ఆవందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అందుకే ఉగ్రవాదులు నన్ను చంపలేదు..

≫ లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో '21వ శాతాబ్దంలో లెర్నింగ్ టు లిజన్' అనే అంశంపై ప్రసంగిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర జమ్మూకాశ్మీర్‌లో సాగుతున్నపుడు ఎదురైన పరిస్థితులను రాహుల్ గుర్తు చేసుకున్నారు. 'ఆ ప్రాంతంలో ఉగ్రదాడులు జరిగే ముప్పు ఉందని, అక్కడ పాదయాత్ర చేయొద్దని భద్రతా సిబ్బంది నాకు చెప్పారు. కానీ, నేను మా పార్టీవాళ్లతో మాట్లాడి..యాత్రలో ముందుకెళ్లేందుకే నిశ్చయించుకున్నా..అలా నడుస్తున్నపుడు..ఒకసారి ఓ గుర్తు తెలియని వ్యక్తి నా దగ్గరకు వచ్చి నాతో మాట్లాడాలని చెప్పాడు. కాంగ్రెస్ నేతలు నిజంగానే జమ్మూకాశ్మీర్‌కు వచ్చి ఇక్కడి ప్రజల కష్టాలు తెలుసుకోవాలనుకుంటున్నారా.? అని అడిగాడు. ఆ తర్వాత కొంతసేపటికి ఆ వ్యక్తి..కాస్త దూరంగా ఉన్న కొంతమందిని చూపిస్తూ 'వాళ్లంతా ఉగ్రవాదులు' అని చెప్పాడు. ఆ సమయంలో నేను నిజంగానే సమస్యల్లో ఉన్నానేమో అనిపించింది. ఎందుకంటే అలాంటి పరిస్థితుల్లో ఉగ్రవాదులు నన్ను చంపేసేవారే. కానీ, అలా చేయలేదు. వినడానికి ఉన్న శక్తి అది అని రాహుల్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు వినడానికి వెళ్లానన్న కారణంతోనే వాళ్ల తనపై దాడిచేయలేదని రాహుల్ అన్నారు. రాహుల్ గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్రను ప్రారంభించి 12 రాష్ట్రాల మీదుగా కొనసాగించి, ఈ యేడాది జనవరి 30న కాశ్మీర్‌లో యాత్రను ముగించిన విషయం తెలిసిందే.



శుక్రవారం కర్ణాటకలోని బీదర్‌లో నానక్ జహీరాసాహెబ్ గురుద్వారావద్ద ప్రార్థనలు జరుపుతున్న అమిత్‌షా

# ప్రిన్సిపాల్ సహా నలుగురి అరెస్టు

≫ ఫిర్యాదు మేరకు ఐపీసీ 305.సెక్షన్ కింద కేసు నమోదు చేసుకొని శుక్రవారం నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు నార్సింగి పోలీసులు వివరించారు.

**నిందితులందరికి కఠినమైన శిక్ష పడేలా చూడాలి :** ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న సాత్విక్ లేలేత వయసులోనే బలవన్మరణం చేసుకునేందుకు కారకులైన ఆ నలుగురు శ్రీచైతన్య కళాశాల ఉద్యోగులకు న్యాయస్థానం కఠినమైన శిక్ష వేసేలా పోలీసులు పకడ్బంది ఆధారాలను సమర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. కార్పోరేట్ కళాశాలలో కేవలం కాసుల కోసమే హైప్ సృష్టిస్తున్నారని, విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ప్రయత్నించడం లేదన్న ఆరోపణలున్నాయి. కొన్ని కార్పోరేట్ కళాశాలల్లో చదువుతో పాటు ఆటలు ఆడుకునేందుకు కూడా సరైన సమయాన్ని కేటాయించకపోవడం, రోజులో 16.గంటల పాటు చదువుకోవాలని ఒత్తిడి చేయడం, మార్కులు తగ్గితే భౌతిక దాడులు చేయడం, కించపరిచేలా దూషించడం విద్యార్థులలో సహనం తగ్గి ఆత్మహత్యలకు ఉసికొల్పుతుందని సైకాలజిస్టులు పేర్కొంటున్నారు. ఎవరైనా చదువు వలన కలిగే ఒత్తిడిని భరించలేక ముభావంగా ఉంటే దగ్గరికి పిలిచి అతడిని ఉత్సాహపరిచేలా నాలుగు మంచి మాటలు చెప్పే వారు లేకపోవడం, తరగతి గదిలో, బయట, హాస్టల్‌లో ఇలా క్యాంపస్ అంతా తిట్టే వారే ఉండడం వలన పసి హృదయాలు తల్లడిల్లిపోయి ఇలాంటి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న వాదనలున్నాయి.

**ప్రభుత్వం ఇలాంటి ఘటనలపై గట్టి చర్యలు తీసుకోవాలి**

రాష్ట్ర ప్రభుత్వం సైతం సాత్విక్ ఆత్మహత్య వంటి దుర్ఘటనలు జరిగినప్పుడు గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇతర విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో భరోసాను నింపాల్సిన బాధ్యత ఉంది. కమిటీలు వేసి కాలయాపనలు చేయడం మానుకోవాలని, ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరుగకుండా, ఈ కళాశాలపై, నలుగురు బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. కార్పోరేట్ కళాశాల యాజమాన్యాలను పిలిచి మానవతా విలువలను పాటించడంపై శిక్షణా తరగతులు నిర్వహించాలని విద్యావంతులు సూచిస్తున్నారు. విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు దండుకుంటూ వారిపైనే భౌతిక దాడులకు పాల్పడడం, తమ మాటలతో విద్యార్థులను టార్చర్ చేయడం దారుణమని మండిపడుతున్నారు.

**మానవ హక్కుల కమీషన్‌కి ఫిర్యాదు :**

నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో సాత్విక్ ఆత్మహత్యకు కారకులైన నలుగురిపై, ఆ విద్యా సంస్థపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. ఇలాంటి అమానవీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని కోరినట్లు ఆయన వివరించారు.

| SINGAM KUIL ORANGE FRIDAY<br>DrawDate on:03/03/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:176 | DAY - KUIL SERIES Dr No:176 |
| 1st Prize Rs.100000/- 135784 | 1st Prize Rs.100000/- 842135 |
| 2nd Prize Rs.7000/- 46309 | 2nd Prize Rs.7000/- 13405 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15636 17216 20582 22097 30807 | 17460 20470 44076 44278 45901 |
| 46849 48306 59542 85173 87644 | 49953 55661 64767 70406 97066 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1863 1951 3493 5364 6425 7618 7651 | 1666 2410 3559 3561 5776 6030 6032 |
| 7760 9222 9261 | 6979 7137 9096 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2202 2844 2931 3733 4884 5254 6205 | 0587 2852 4268 4887 5421 6975 7181 |
| 7464 7912 9944 | 7873 7876 8500 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0068 1589 3394 5034 6268 7481 9231 | 0146 1386 2713 4402 5856 7139 8846 |
| 0080 1659 3583 5073 6273 7967 9418 | 0257 1466 2749 4538 5886 7293 8860 |
| 0444 2140 3608 5174 6559 8014 9449 | 0533 1786 2774 4655 6104 7331 9027 |
| 0462 2208 3626 5195 6695 8098 9475 | 0562 1805 2786 4703 6111 7588 9092 |
| 0477 2278 3651 5229 6732 8308 9512 | 0597 1973 3374 4710 6115 7788 9200 |
| 0784 2286 3893 5405 6925 8436 9690 | 0605 2027 3376 4735 6150 7836 9400 |
| 0903 2357 4090 5457 6947 8443 9767 | 0634 2073 3599 4920 6298 7945 9566 |
| 0922 2461 4123 5538 7062 8500 9917 | 0641 2111 3661 4936 6736 8005 9706 |
| 1093 2596 4261 5982 7083 8541 9959 | 0890 2281 3894 4957 6804 8159 9886 |
| 1201 2933 4554 5995 7155 8563 9984 | 1002 2316 3948 5034 6817 8220 9969 |
| 1209 2964 4688 6005 7220 8676 | 1038 2562 4054 5187 6824 8317 |
| 1219 3265 4738 6027 7243 8712 | 1102 2617 4063 5335 7015 8614 |
| 1251 3294 4818 6056 7264 8734 | 1116 2623 4178 5400 7034 8659 |
| 1335 3345 4954 6201 7384 9005 | 1125 2624 4312 5648 7116 8762 |
| 1395 3391 4971 6226 7404 9115 | 1202 2676 4391 5849 7133 8831 |

| ROSA DEAR GOLD FRIDAY<br>DrawDate on:03/03/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:176 | DAY - DEAR SERIES Dr No:176 |
| 1st Prize Rs.100000/- 352467 | 1st Prize Rs.100000/- 528526 |
| 2nd Prize Rs.7000/- 26466 | 2nd Prize Rs.7000/- 32649 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09484 10023 24995 30787 37010 | 02537 02881 29200 32302 38512 |
| 54256 67623 75052 81599 82987 | 41801 46140 54534 87370 88024 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0216 1536 3280 3355 4546 5969 6069 | 0282 0893 2174 2833 3246 4906 6310 |
| 7047 7092 9058 | 7920 7928 8126 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0290 0683 1638 2551 3013 5472 5543 | 1482 2168 2480 4025 4648 4779 5083 |
| 7565 8933 8942 | 5504 7410 7573 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0061 1250 1923 3793 5755 7702 9150 | 0078 1213 3211 4835 5896 7112 8388 |
| 0123 1394 1961 3802 5848 7939 9192 | 0235 1395 3408 4874 5915 7155 8422 |
| 0125 1397 2052 3944 6014 7941 9305 | 0443 1528 3512 4960 5973 7244 8511 |
| 0221 1497 2127 4076 6060 7985 9325 | 0465 1657 3713 5112 5994 7259 8855 |
| 0360 1517 2257 4259 6286 8025 9405 | 0474 1723 3895 5139 6107 7266 8948 |
| 0463 1531 2502 4348 6596 8040 9467 | 0610 1762 4005 5143 6202 7651 8954 |
| 0480 1549 2548 4443 6709 8094 9551 | 0657 1854 4013 5148 6303 7712 8983 |
| 0663 1679 2641 4481 6739 8293 9701 | 0828 2422 4151 5202 6410 7931 9401 |
| 0737 1745 2914 4742 6894 8401 9811 | 0841 2466 4317 5213 6427 7933 9754 |
| 0824 1783 3017 4808 7076 8429 9958 | 0966 2749 4448 5215 6693 7942 9909 |
| 0869 1804 3063 4913 7102 8461 | 0968 2753 4455 5570 6710 7999 |
| 0975 1830 3349 4975 7251 8838 | 1100 2781 4533 5694 6747 8010 |
| 1158 1858 3378 5060 7301 8988 | 1119 2989 4543 5702 6879 8029 |
| 1162 1889 3516 5328 7442 9003 | 1196 3046 4580 5765 7094 8130 |
| 1170 1909 3748 5471 7580 9023 | 1199 3114 4701 5844 7107 8246 |

| THANGAM VAIRAM CHARM FRIDAY<br>DrawDate on:03/03/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:176 | DAY - VAIRAM SERIES Dr No:35 |
| 1st Prize Rs.100000/- 727359 | 1st Prize Rs.50000/- 417893 |
| 2nd Prize Rs.7000/- 68309 | 2nd Prize Rs.7000/- 95915 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09568 18952 27415 50648 60532 | 06514 24097 24545 30039 41197 |
| 64388 71779 80441 82800 95867 | 41873 51676 53118 64708 92540 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0036 2033 3690 5113 5126 7433 8999 | 0219 2869 3487 6009 6042 6605 6917 |
| 9412 9827 9974 | 7512 7735 9547 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0024 1190 2367 2905 3464 3558 6171 | 0117 1529 2038 2088 4433 5941 6271 |
| 7045 7809 7981 | 6690 6831 9099 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0162 2431 3365 4753 6149 7426 9072 | 0399 2101 3627 4594 5591 6488 8711 |
| 0376 2485 3381 4807 6154 7658 9224 | 0514 2398 3733 4664 5594 6568 8734 |
| 1012 2595 3470 4842 6268 7778 9447 | 0695 2514 3776 4699 5599 6650 9174 |
| 1060 2680 3485 5099 6483 7959 9504 | 0947 2562 3784 4720 5849 6899 9451 |
| 1063 2726 3517 5118 6504 8033 9515 | 1032 2594 3808 4871 5870 6903 9531 |
| 1066 2759 3712 5342 6639 8111 9572 | 1044 2809 4187 4918 5886 7354 9763 |
| 1193 2781 3892 5523 6707 8115 9597 | 1094 2829 4256 4990 6002 7427 9787 |
| 1414 2802 4069 5558 6753 8154 9693 | 1133 2913 4261 5068 6049 7508 9849 |
| 1599 2819 4159 5597 7033 8201 9863 | 1402 2947 4315 5128 6125 7561 9886 |
| 1881 2931 4167 5781 7042 8211 9867 | 1552 2960 4390 5217 6189 7933 9942 |
| 1957 3249 4368 5942 7048 8577 | 1580 3005 4507 5227 6246 8087 |
| 2065 3259 4489 6006 7084 8749 | 1656 3082 4510 5450 6258 8339 |
| 2078 3268 4531 6085 7105 8820 | 1717 3160 4526 5510 6294 8465 |
| 2110 3303 4606 6115 7142 8903 | 1829 3231 4542 5520 6377 8580 |
| 2133 3355 4710 6148 7158 9014 | 1932 3254 4582 5530 6400 8645 |

| NALLANERAM MANI CHARM FRIDAY<br>DrawDate on:03/03/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:176 | DAY - MANI SERIES Dr No:35 |
| 1st Prize Rs.50000/- 667235 | 1st Prize Rs.50000/- 943240 |
| 2nd Prize Rs.7000/- 05031 | 2nd Prize Rs.7000/- 73355 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12315 19494 20391 33822 62652 | 05986 11457 14752 27440 28803 |
| 65660 67795 69750 74361 92511 | 39896 41229 47736 56177 91942 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0239 2306 2800 4251 5293 5400 6879 | 1237 3152 3749 5139 5252 6451 6708 |
| 6884 9233 9508 | 7087 7388 9566 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0217 2212 2639 2829 3039 3417 7384 | 0831 1029 2923 3311 4932 5135 6622 |
| 8026 9470 9876 | 7969 8850 9889 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1643 2807 4519 6145 7247 8799 | 0001 1865 3556 4794 6094 7914 9133 |
| 0161 1666 2921 4603 6220 7268 8922 | 0179 2091 3589 4854 6172 8030 9215 |
| 0210 1783 2979 4655 6227 7708 9021 | 0296 2137 3635 5086 6429 8080 9226 |
| 0342 1789 3020 4812 6258 7931 9320 | 0501 2167 3997 5255 6532 8081 9313 |
| 0496 1820 3537 4904 6334 7938 9325 | 0716 2169 4026 5266 6584 8353 9318 |
| 0562 1982 3632 5181 6385 7939 9407 | 0746 2264 4159 5358 6643 8371 9467 |
| 0697 2018 3677 5229 6434 7961 9418 | 0797 2278 4169 5434 6905 8390 9625 |
| 0773 2032 3683 5317 6510 8065 9700 | 0849 2298 4193 5465 6926 8619 9688 |
| 0799 2058 3790 5335 6524 8178 9886 | 0871 2358 4208 5493 6964 8644 9885 |
| 0880 2105 4124 5373 6624 8355 9936 | 1231 2732 4348 5726 7303 8887 9903 |
| 1135 2257 4176 5692 6831 8385 | 1541 2895 4596 5740 7370 8929 |
| 1265 2324 4241 5774 7078 8592 | 1543 2930 4608 5890 7402 8951 |
| 1273 2551 4371 5800 7080 8599 | 1599 3401 4640 5957 7442 9054 |
| 1286 2591 4459 5835 7177 8663 | 1614 3520 4654 5977 7529 9090 |
| 1543 2677 4504 6038 7197 8779 | 1698 3545 4699 6004 7549 9104 |

| KUMARAN VISHNU STORM FRIDAY<br>DrawDate on:03/03/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:176 | DAY - VISHNU SERIES Dr No:176 |
| 1st Prize Rs.50000/- 632716 | 1st Prize Rs.50000/- 434938 |
| 2nd Prize Rs.7000/- 54823 | 2nd Prize Rs.7000/- 73917 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14659 16124 16375 16913 19854 | 00467 11371 12319 19607 26221 |
| 41447 50215 61337 68832 83359 | 67977 74059 77972 93284 97770 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1722 2809 3135 4851 5723 6749 7100 | 0903 1421 4234 4750 4970 5341 5932 |
| 8116 8851 9084 | 7799 8284 8699 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3176 3273 4116 5496 6326 7032 7315 | 3364 5085 5413 5415 5456 5570 5779 |
| 7449 7525 7670 | 7045 7488 8942 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0116 2325 3557 5192 6672 7488 8884 | 0063 1354 2781 3960 5267 7222 9245 |
| 0439 2399 3606 5251 6753 7502 8987 | 0262 1672 3023 3978 5351 7245 9427 |
| 0628 2471 3634 5368 6766 7769 9095 | 0269 1930 3104 4084 5702 7443 9434 |
| 0748 2479 3694 5851 6879 7773 9153 | 0310 1973 3114 4123 5943 7623 9440 |
| 0859 2524 3722 6074 6880 7856 9162 | 0335 2013 3156 4140 6062 7831 9474 |
| 1006 2554 3941 6241 6935 7937 9322 | 0345 2026 3225 4199 6076 8046 9576 |
| 1235 2658 4059 6267 6937 7998 9705 | 0456 2125 3302 4576 6096 8058 9597 |
| 1375 2950 4167 6372 6995 8086 9741 | 0466 2136 3332 4605 6435 8127 9733 |
| 1472 3079 4255 6428 7021 8111 9758 | 0478 2158 3537 4744 6500 8186 9781 |
| 1697 3228 4519 6447 7023 8150 9763 | 0482 2176 3617 4767 6719 8756 9939 |
| 1762 3268 4569 6456 7035 8184 | 0528 2357 3724 4780 6731 9000 |
| 1828 3307 4637 6501 7137 8293 | 0740 2465 3770 5096 6768 9099 |
| 1855 3336 4725 6545 7271 8549 | 0931 2661 3784 5155 7020 9163 |
| 1865 3428 4760 6613 7364 8582 | 1054 2692 3905 5178 7067 9178 |
| 2185 3546 4838 6627 7396 8776 | 1311 2754 3942 5215 7079 9183 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY<br>DrawDate on:03/03/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:176 | DAY - LION SERIES Dr No:35 |
| 1st Prize Rs.50000/- 237303 | 1st Prize Rs.50000/- 647803 |
| 2nd Prize Rs.7000/- 94803 | 2nd Prize Rs.7000/- 71952 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15563 26494 37569 48440 48984 | 14438 14781 25320 36330 36924 |
| 59658 61197 61579 72631 83642 | 58663 69700 71520 82770 93739 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0700 0908 2359 2913 5881 7002 7205 | 1510 1803 1930 2296 2632 3417 4165 |
| 7890 8594 9699 | 4368 6104 7843 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0172 1018 1235 1581 3185 4447 5353 | 0714 1733 1857 2291 3316 4303 4635 |
| 6806 9111 9439 | 5567 7177 8944 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1597 3495 4987 6637 7797 9166 | 0137 1228 2847 4181 6223 7238 9090 |
| 0098 1661 3635 5349 6702 8265 9170 | 0140 1453 2899 4249 6269 7284 9299 |
| 0143 1783 3741 5408 6710 8267 9212 | 0172 1529 2906 4377 6438 7301 9301 |
| 0183 1860 3760 5601 6742 8279 9291 | 0186 1657 2925 4432 6589 7567 9333 |
| 0278 1897 3853 5622 6762 8284 9430 | 0201 1728 2944 4552 6661 7790 9561 |
| 0525 1951 3875 5679 6821 8332 9564 | 0411 1798 3038 4617 6694 7899 9610 |
| 0921 2155 3964 5702 7147 8435 9573 | 0455 1933 3214 4647 6716 7965 9835 |
| 1021 2182 4041 5752 7276 8500 9598 | 0537 1958 3475 4659 6820 8005 9901 |
| 1073 2279 4241 5813 7307 8508 9644 | 0544 1997 3543 4689 7020 8035 9925 |
| 1081 2455 4249 6013 7321 8587 9869 | 0634 2032 3640 4732 7051 8037 9943 |
| 1130 2707 4317 6093 7473 8632 | 0736 2408 3820 4765 7096 8086 |
| 1190 2931 4736 6151 7563 8713 | 0932 2613 3822 4980 7116 8524 |
| 1427 3000 4755 6299 7609 8993 | 1013 2650 3857 5281 7118 8535 |
| 1518 3028 4811 6454 7676 9018 | 1094 2800 3992 5653 7141 8628 |
| 1591 3454 4961 6630 7706 9060 | 1206 2841 4092 5819 7157 9018 |

## 'రెరా' చైర్‌పర్సన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి3:** తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టిఎస్ రెరా)కి చైర్‌పర్సన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారినే నియమితులయ్యారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సెక్రటరీ అరవింద్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# పరిశోధన కేంద్రం

≫ పూర్వకంగా దన్యవాదాలు తెలుపుతున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు.

● విమానాశ్రయాలు, ఏయిర్ నావిగేషన్ సేవలను సంబంధించిన పరిశోధనా సౌకర్యాలు ● ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కమ్యునికేషన్ ● డొమైన్ సిమ్యులేటర్ ● నెట్ వర్క్ ఎమ్యులేటర్ ● విజువలైజేషన్, అనాలసిస్ ల్యాబ్స్ ● సర్వేలెన్ ల్యాబ్స్ ● నావిగేషన్ సిస్టమ్స్ ఎమ్యులేషన్, సిమ్యులేషన్ ల్యాబ్స్ ● సైబర్ సెక్యురిటీ, థ్రెట్ అనాలసిస్ ల్యాబ్స్ ● డేటా మేనేజ్‌మెంట్ సెంటర్ ● ప్రాజెక్టు సపోర్టు సెంటర్ ● సాఫ్ట్‌వేర్ సొల్యుషన్స్, టూల్స్ సెంటర్ ● నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్టక్చర్స్ సెంటర్

# మళ్లీ ఆసుపత్రిలో చేరిన సోనియా



**న్యూఢిల్లీ, మార్చి 3:** కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న ఆమె ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆసుపత్రి హెల్త్ బులిటెన్‌లో వెల్లడించింది. గురువారమే ఆమెను ఆసుపత్రిలో చేర్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు ఆసుపత్రి హెల్త్ బులిటెన్‌లో పేర్కొంది. కాగా సోనియా ఆసుపత్రిలో చేరడం ఈ యేడాదిలో ఇది రెండోసారి కావడం విశేషం. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కారణంగా జనవరిలో ఆమె ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

**4-3-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
ద్వాదశి ఉ.11-46; పుష్యమి సా.06-52
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# జనచైతన్య యాత్ర

≫ ధ్వంసం చేస్తోందని బీవీ రాఘవులు విమర్శించారు. ఫెడరల్ వ్యవస్థను కాపాడుకోవడమే తక్షణ కర్తవ్యమని.. అప్పుడే దేశసమైక్యతను కాపాడుకోగలమన్నారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు అమలు కాకుండా ఆటంకాలు కల్పిస్తున్నదని అన్నారు. కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌తోపాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనిమండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అయితే అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కూడా గవర్నర్ ఆమోదించకపోవడంతో.. వాటిని ఆమోదించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ వైఖరి రాజ్యాంగ విరుద్ధమన్నారు. న్యాయ వ్యవస్థ స్వయంప్రతిపత్తిని ధ్వంసం చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి రిజిజు సుప్రీంకోర్టుపై రోజూ విమర్శలు చేస్తున్నారని రాఘవులు మండిపడ్డారు. పెళ్లి, మతవ్యక్తుల వ్యక్తిగత మంటూ సుప్రీంకోర్టు తీర్పునివ్వడం సంతోషకరమన్నారు. దేశంలోని దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ గురిపెట్టిందని.. అందులో భాగంగానే కేంద్ర మంత్రులు, ప్రధాని ఇక్కడకు వస్తున్నారని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కంటే మతచిచ్చు రేపడమే వారి లక్ష్యమని విమర్శించారు. భాగ్యలక్ష్మి దేవాలయం పేరుతో విద్వేషాలు పెంచడం, సచివాలయం గుమ్మటాలు నిజాంకాలం నాటి కట్టడాలుగా ఉన్నాయని, మసీదులు తవ్వితే శవాలు వస్తే వారికి ..శివలింగాలు వస్తే మాకంటూ.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బిజెపి నాయకులు రెచ్చగొడుతున్నారని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ చాతుర్వర్ణ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తుందని తమ్మినేని విమర్శించారు.

ఈ నెల 17న వరంగల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అధ్వర్యంలో జన చైతన్య బస్సు యాత్రను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఈ యాత్రను సిపిఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి ప్రారంభిస్తారని తెలి పారు. రెండో యాత్ర మార్చి 23న ఆదిలాబాద్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య నాయకత్వంలో ప్రారంభం కానుందన్నారు. అలాగే మార్చి 24న నిజామాబాద్ నుంచి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ నాయకత్వంలో యాత్ర ప్రారంభం కానుందన్నారు. మూడు యాత్రలు రాష్ట్రంలోని 33 జిల్లాలను పూర్తి చేసుకొని ఈ నెల 29న హైదరాబాద్‌లో ముగింపు సభను నిర్వహించనున్నారు. ముగింపుసభకు పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ హాజరు కానున్నట్లు తమ్మినేని వీరభద్రం తెలిపారు. రాష్ట్రంలో పొత్తుల గురించి ఇప్పుడే మాట్లడలేమని.. ఎన్నికల సమయంలో వాటి గురించి మాట్లాడతామని తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలుంటాయి. ఉన్నతాధికారులను కలుస్తారు.

**వృషభం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో విజయం. సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** భోజన సౌఖ్యం. పనులు పూర్తి చేస్తారు. వాహన యోగం.

**సింహం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఖర్చులు అధికంగా వుంటాయి.

**కన్య:** కంటి సమస్యలుంటాయి. స్త్రీల వల్ల సమస్యలుంటాయి.

**తుల:** మనస్పర్ధలుంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**ధనుస్సు:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. అసహనంగా ఉంటుంది.

**మకరం:** వ్యాపారం నెమ్మదిస్తుంది. ఇతరులకు సామాన్య ధన లాభం.

**కుంభం:** పనులు పూర్తవుతాయి. అధిక ధన లాభ సూచనలున్నాయి.

**మీనం:** మానసిక ప్రశాంతత కరువవుతుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రానికి కొత్తగా 13 ప్రాజెక్టులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి3:** రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు కోసం 13 కంపెనీలతో ప్రభుత్వం శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా రాష్ట్రానికి రూ.4లక్షల 80వేల 750 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న వాటిలో రెనెవెబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు 45వేల 75 మెగావాట్లు, పంపుడ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు ద్వారా 15వేల 200 మెగావాట్లు,గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ అమ్మోనియా ద్వారా 4 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో కొత్తగా ప్రాజెక్టులు రానున్నాయి. రాష్ట్రంలో వీటి ద్వారా 62వేల 850 మందికి ఉద్యోగ,ఉపాధి లభించనుంది.

